www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -235 శుక్రవారం 28 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..



**సీనియర్ నేతలతో త్వరలో కీలక సమావేశం**

**హాజరుకానున్న రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య, డీకే శివకుమార్**

**అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే తుది నిర్ణయమని వెల్లడి**

**ఢిల్లీ నవంబర్, 27,ప్రజావినికిడి**

కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అధికార పోరుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దృష్టి సారించారు. అంతర్గత సమస్యలను పరిష్కరించేందుకు సీనియర్ నేతలతో త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు గురువారంమిగతా 2లో...


## ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?



- చొరబాటుదారులకు ఆధార్ కార్డులు జారీ కావడంపై సుప్రీంకోర్టు ఆందోళన
- పౌరసత్వానికి ఆధార్ కార్డు రుజువు కాదని మరోసారి స్పష్టీకరణ
- ఓటర్ల జాబితా సవరణపై ఈసీకి డిసెంబర్ 1 వరకు గడువు

**ఢిల్లీ నవంబర్, 27,ప్రజావినికిడి**

దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి కూడా ఆధార్ కార్డులు అందుతున్నాయని, అలాంటప్పుడు ఆధార్ కార్డు ఉన్నంత మాత్రాన వారికి ఓటు హక్కు కూడా కల్పించాలా? అని సుప్రీంకోర్టు కీలక ప్రశ్న లేవనెత్తింది. ఆధార్ కార్డు కేవలం సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడానికి మాత్రమేనని, మిగతా 2లో...



## ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

**కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...**

**యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ హెూదాలో విద్యార్థులతో గడిపిన ఫుట్‌బాల్ దిగ్గజం**

**విద్యార్థులతో కలిసి ఆడుతూ ఫుట్‌బాల్ మెళకువలు నేర్పిన బెక్‌హామ్**

2లో.

## తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

**తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

**ఎంపికైన అభ్యర్థుల జాబితాను రద్దు చేసిన సింగిల్ బెంచ్**

**తాజాగా సీజే ధర్మాసనం ఉత్తర్వులు**




2లో.

# బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

## : ఎంపీల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క




**ప్రధాని సమయమిస్తే సీఎం నాయకత్వంలో ఢిల్లీకి వస్తాం**

**9వ షెడ్యూల్‌లో చేర్చేలా రాజ్యాంగ సవరణ జరగాలి**

**పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తేవాలి**

**రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కృషిచేయాలి**

హైదరాబాద్ **నవంబర్, 27,ప్రజావినికిడి**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమయమిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. తొమ్మిదో షెడ్యూల్ చేర్చేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని చెప్పారు. తెలంగాణకు చెందిన ఎంపీలు పార్లమెంటు మిగతా 2లో...



## ప్రపంచానికే ఆదర్శం మన యువత..

**వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ**

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు



**ఢిల్లీ నవంబర్, 27,ప్రజావినికిడి**

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. మిగతా 2లో...

## లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

**కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్**

**సుబ్రహ్మణ్యంను అదుపులోకి తీసుకున్న సిట్**

**సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తు**

**ఈ కేసులో పదో అరెస్ట్‌గా నమోదైన ఘటన**

తిరుమల **నవంబర్, 27,ప్రజావినికిడి**


తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్),మిగతా 2లో...



## మూడు కొత్త జిల్లాలు.. ఐదు రెవెన్యూ డివిజన్లు

**నోటిఫికేషన్ జారీ చేసిన ఎపి ప్రభుత్వం**

అమరావతి, **నవంబర్, 27,ప్రజావినికిడి** రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలతోపాటు ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు మంగళవారం ఆమోదం తెలిపారు మిగతా 2లో...



## గ్లోబల్ సమ్మిట్‌పై సిఎం రేవంత్ సమీక్ష




**పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ**

హైదరాబాద్, **నవంబర్, 27,ప్రజావినికిడి** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస సమీక్షలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చిస్తున్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా
మిగతా 2లో...

## బతుకమ్మకుంట వ్యవహారం

**హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం**

**డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం**



2లో.

## మళ్లీ గెలుస్తాం... కెసిఆర్‌ను సిఎంను చేస్తాం

**రాజకీయాల్లో గెలుపోటములు సహజం**

**అసలు యుద్ధం 2028లో ఉంటుంది**

**తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్, **నవంబర్, 27,ప్రజావినికిడి**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఎపిలో కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి.మిగతా 2లో...



# ప్రపంచానికే ఆదర్శం మన యువత..

(మొదటి పేజీ తరువాయి)

గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# ఆధార్ ఉన్నంత మాత్రాన ఓటు హక్కు ఇవ్వాలా?

(మొదటి పేజీ తరువాయి)

దానిని పౌరసత్వానికి లేదా ఓటు హక్కుకు రుజువుగా పరిగణించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.
పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను (%ా×=%) సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. "పొరుగు దేశం నుంచి వచ్చిన ఓ కూలీకి రేషన్ కోసం ఆధార్ కార్డు ఇస్తే, అతడిని ఓటరుగా కూడా చేయాలా?" అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. ఎన్నికల సంఘం కేవలం పోస్టాఫీసు కాదని, ఓటరు దరఖాస్తుతో పాటు సమర్పించిన పత్రాల వాస్తవికతను పరిశీలించే అధికారం దానికి ఉందని స్పష్టం చేసింది.
పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. ఈసీ చేపట్టిన ప్రక్రియ నిరక్షరాస్యులైన సాధారణ ఓటర్లపై రాజ్యాంగ విరుద్ధమైన భారం మోపుతోందని అన్నారు. ఫారాలు నింపడం తెలియని వారిని జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ పౌరసత్వానికి తిరుగులేని రుజువు కాకపోయినా, నివాసానికి సంబంధించి ప్రాథమిక ఆధారంగా పరిగణించాలని వాదించారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు సంబంధించిన పిటిషన్లపై డిసెంబర్ 1లోగా సమాధానం దాఖలు చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

# తెలంగాణ 2015 గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట

**తెలంగాణ 'గ్రూప్ 2'పై సింగిల్ బెంచ్ తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు**

హైదరాబాద్ **నవంబర్, 27,ప్రజావినికిడి**

తెలంగాణ గ్రూప్ 2 (2015) వివాదంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు సస్పెండ్ చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే) నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో గ్రూప్ 2 ర్యాంకర్లకు ఊరట లభించింది. 2015-16 లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీనిపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. వైట్ నర్, దిద్దుబాటు ఉన్న జవాబు పత్రాలను మూల్యాంకనం చేశారని టీజీపీఎస్సీపై ఆరోపణలు చేశారు. ఈ కేసును విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం.. గ్రూప్ 2 లో ఎంపికైన వారి జాబితాను రద్దు చేసింది. ఈ తీర్పుపై టీజీపీఎస్సీ మరోమారు హైకోర్టును ఆశ్రయించగా.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించి తాజాగా సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసింది.

# ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.


# లడ్డూ కల్తీ నెయ్యి కేసులో టీటీడీ జీఎం అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.
అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.
భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# గ్లోబల్ సమ్మిట్‌పై సిఎం రేవంత్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం

# బీసీల రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చకు తేవాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎంపీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఎంపీల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బీసీల రిజర్వేషన్ అంశంపై పార్లమెంటు సమావేశాల్లో నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం లేదంటే ప్రశ్నోత్తరాల్లో చర్చకు తేవాలని కోరారు. ప్రధానమంత్రిని కలిసి అన్ని పార్టీల ఎంపీలూ వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. బీసీల రిజర్వేషన్‌కు సంబంధించి రాష్ట్రంలో ఎపిక్ సర్వే జరిగిందనీ, ఎంపిరికల్ డాటా ఆధారంగా అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. ఆ బిల్లు గవర్నర్ నుంచి కేంద్రానికి వెళ్లి అక్కడ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలంగా ఎంపీలందరూ పార్టీలకతీతంగా ఒక బృందంగా ఏర్పడి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని అన్నారు. ఎంపీలు అడిగిన సమాచారం నిమిషాల్లో లేదా గంటల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రణాళిక ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామనీ, దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, జీఎస్టీ తదితర విషయాలకు సంబంధించి కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలకు గురించి గతంలో లేఖలు రాశామని గుర్తు చేశారు. అవి ఢిల్లీలోని ప్రత్యేక విభాగంలో ఎంపీలకు అందుబాటులో ఉంటాయనీ, వాటి ఆధారంగా ఎంపీలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

**రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి విజన్ డాక్యుమెంట్**

వచ్చేనెల తొమ్మిదో తేదీ నాటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి సంబంధించి విజన్ డాక్యుమెంట్-2047 ఆవిష్కరించబో తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. దేశంలో, ప్రపంచంలో ప్రముఖులను దిగ్గజ కంపెనీలను ఆహ్వానిస్తున్నామని వివరించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యసాధనకు అవసరమైన వనరులు, ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీలు వేస్తున్నామనీ, కేంద్ర మంత్రులు, ఎంపీలందరినీ ఆహ్వానించాలని భావిస్తున్నామని చెప్పారు. ఆసక్తి ఉన్న ఎంపీలు పేర్లు ఇస్తే కమిటీల సభ్యులుగా నమోదు చేస్తామన్నారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలతో ఎంపీలు ఎవరికైనా పరిచయం ఉంటే వివరాలు ఇస్తే వారిని గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని చెప్పారు. కేంద్రానికి సంబంధించిన 12 శాఖల ద్వారా 47 అంశాలను గుర్తించామని అన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించిన అంశం కూడా చర్చించామన్నారు.

**ప్రధానిని సమిష్టిగా కలుద్దాం : ఎంపీ రఘునందన్‌రావు**

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్‌లు, ఇతర సమస్యలపై ప్రధానమంత్రి మోడీ సమయం తీసుకుని సమిష్టిగా కలుద్దామని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చెప్పారు. రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ క్యాడర్ కేటాయింపు గురించి పూర్తి సమాచారాన్ని ఇస్తే సంబంధిత మంత్రిని పార్టీలకతీతంగా కలసి లేఖ ఇద్దామని ప్రతిపాదించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. రాష్ట్రానికి అవసరమైన బొగ్గు గనుల విషయంలో అందరం కలిసి ఆ శాఖ మంత్రిని కలుద్దామని ప్రతిపాదించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టంలో పని దినాలు బాగా తగ్గుతున్నాయని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ చెప్పారు. దీంతో పేదలకు ఉపాధి లేకుండా పోవడంతోపాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామ్‌రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, అనిల్ కుమార్ యాదవ్, బీజేపీ ఎంపీ నగేశ్, సీఎస్ రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ గెలుస్తాం...

## కెసిఆర్‌ను సిఎంను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ విద్యార్థులకు ఫుట్ బాల్ మెళుకువలు

**కొత్తవలస పాఠశాలను సందర్శించిన సాకర్ లెజెండ్ డేవిడ్ బెక్ హామ్...**

**బెక్‌హామ్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి నారా లోకేశ్**



విశాఖపట్నం **నవంబర్, 27,ప్రజావినికిడి**

అంతర్జాతీయ ఫుట్‌బాల్ దిగ్గజం, యూనిసెఫ్ గుడ్‌విల్ అంబాసిడర్ డేవిడ్ బెక్‌హామ్ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. నిన్న విశాఖపట్నం సమీపంలోని కొత్తవలసలో ఉన్న ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన సందర్శించి, అక్కడి విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ వెల్లడిస్తూ, బెక్‌హామ్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నిన్న ఏపీలోని కొత్తవలస పాఠశాలకు ఎవరొచ్చారో చెప్పగలరా...? అంటూ లోకేశ్ ఓ ట్వీట్ చేశారు. అనంతరం మరో ట్వీట్ లో డేవిడ్ బెక్ హామ్ వచ్చాడని వెల్లడిస్తూ, ఓ వీడియోను కూడా పంచుకున్నారు. పాఠశాల పర్యటనలో భాగంగా బెక్‌హామ్ విద్యార్థులతో ఎంతో ఆప్యాయంగా ముచ్చటించాడు. తరగతి గదుల్లో వారితో మాట్లాడటమే కాకుండా, ప్లే గ్రౌండ్ లోకి వెళ్లి వారితో కలిసిపోయాడు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారితో ఆడిపాడాడు. బెక్‌హామ్ ఉత్సాహం, చురుకైన ప్రవర్తన విద్యార్థుల్లో కొత్త స్ఫూర్తిని నింపాయని లోకేశ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా, విద్యార్థులకు బెక్‌హామ్ సరదాగా ఫుట్‌బాల్ మెళకువలు నేర్పించాడు. "బెండ్ ఇట్ లైక్ బెక్‌హామ్" షాట్‌ను ఎలా ఆడాలో చేసి చూపించడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు కొట్టారు. పిల్లల కలలు, విద్య పట్ల బెక్‌హామ్ చూపిస్తున్న నిబద్ధత ప్రశంసనీయమని లోకేశ్ అన్నారు. ఈ పర్యటన విద్యార్థులకు జీవితకాలం గుర్తుండిపోయే మధురానుభూతిని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు.

# కర్ణాటక పంచాయితీపై రాహుల్ గాంధీ ఫోకస్..

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రకటించారు. అందరితో చర్చించకుండా, ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని ఆయన స్పష్టం చేశారు. ఈ కీలక సమావేశానికి పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా హాజరవుతారని ఖర్గే తెలిపారు. తాను అందరినీ చర్చలకు పిలుస్తున్నానని, ఆ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కూడా ఉంటారని వివరించారు. అందరితో మాట్లాడిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మీడియాకు తెలిపారు. పార్టీలో హైకమాండ్ పాత్రపై ఖర్గే మాట్లాడుతూ.. హైకమాండ్ అంటే ఒక వ్యక్తి కాదని, అదొక బృందమని పేర్కొన్నారు. హైకమాండ్ బృందం అంతా కలిసి కూర్చుని తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

# బతుకమ్మకుంట వ్యవహారం

**హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం**

**డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం**

హైదరాబాద్, **నవంబర్, 27,ప్రజావినికిడి** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది. లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు
హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

# మూడు కొత్త జిల్లాలు.. ఐదు రెవెన్యూ డివిజన్లు

(మొదటి పేజీ తరువాయి)

. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. ఎర్రగొండుపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్‌లోని యర్రగొండుపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్‌లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫరూక్ నగర్ మండలంలో మొదటి రోజు నామినేషన్ల వివరాలు ఇవే

**నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన షాద్ నగర్ ఆర్డిఓ ఎన్ఆర్ సరిత,ఎంపీడీవో బన్సీలాల్**







**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ నియోజకవర్గ ఫరుక్ నగర్ మండలంలో గురువారం మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ పర్వంలో సర్పంచ్ పదవి కోసం ఆ గ్రామాలకు సంబంధించిన అభ్యర్థులు 34 మంది నామినేషన్లు వేశారు. అదేవిధంగా 19 మంది వార్డు సభ్యుల పదవి కోసం నామినేషన్లు వేశారు.ఆయా నామినేషన్ల క్లస్టర్ల పరిధిలో జరిగిన నామినేషన్ల కార్యక్రమాలను షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత,ఫరూక్ నగర్ ఎంపీడీవో బన్సీలాల్, షాద్ నగర్ ఎస్సై తదితర సిబ్బంది ప్రక్రియను పర్యవేక్షించారు. మొగలిగిద్ద క్లస్టర్ ను అధికారులు పరిశీలించారు. అయా గ్రామ పంచాయతీల వారిగా నామినేషన్లు స్వీకరించిన వాటిలో అన్నారం క్లస్టర్ 2, భీమారం క్లస్టర్ 5, బూర్గుల క్లస్టర్ 2, చెవులపల్లి క్లస్టర్ 3, ఎలుకట క్లస్టర్ 4,కిషన్ నగర్ క్లస్టర్ 2, గంట్లవెల్లి క్లస్టర్ 5, మొగిలిగిద్ద క్లస్టర్ 4, కమ్మదనం క్లస్టర్ 3, వెలిజర్ల క్లస్టర్ 2, చించోడు క్లస్టర్ 2 చొప్పున మొత్తం 34 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.ఇక వార్డు సభ్యుల విషయానికి వస్తే అన్నారంలో ఒక వార్డుకు,ఉపరిగడ్డ గ్రామ పంచాయతీలో ఆరు వార్డులకు,కంది వనంలో మూడు వార్డులకు,రాసు మల్ల గూడలో ఒక వార్డు, కిషన్ నగర్ గ్రామంలో రెండు వార్డులు, మొగిలిగిద్ద లో మూడు వార్డులు,కమ్మదనం లో ఒక వార్డు, వెంకన్నగూడలో తండాలో ఒక వార్డు మండలంలో మొత్తం 19 వార్డులకు నామినేషన్లు వేయడం జరిగిందని అధికారి బన్సీలాల్ తెలిపారు.

# సీసీ రోడ్డు ప్రారంభోత్సవం పాల్గొన్నా

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..



**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 23 వ డివిజన్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డినీ సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో(ఎన్ ఎమ్ సీ) అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్ ఎమ్ సి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండలపు రమేష్ , గోలి శ్రీనివాస్,గోలి విజయ లక్ష్మి,నవ్య , రాణి,అనుపమ, జ్యోతి,సతీష్ మహిళ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫ్లైట్ రెస్టారెంట్ మూవింగ్ హెూటల్ లో

# ఘనంగా వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు





**ప్రజావినికిడిజి(దుండిగల్):**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ జిల్లా పరిధిలోని హెూమ్ ఫర్ ది డిజేబుల్ %ద% ఏజ్డ్, లిటిల్ సిస్టర్స్ ఓల్డ్ ఏజ్ హెూమ్,మిషనరీ ఆఫ్ చారిటీ మదర్ తెరిసా హెూమ్,కు చెందిన 40 మంది వయోధికులను అలాగే పేద విద్యార్థులను ఆనందపరచడానికి వారు ఊహించని విధంగా ప్రత్యేక కార్యక్రమం కోసం గురువారం దుండిగల్ లోని కదిలే విమాన హెూటల్ (ఫ్లైట్ రెస్టారెంట్ మూవింగ్ హెూటల్) కు తీసుకువెళ్ళి..వయో వృద్ధులకు,పేదపిల్లలు ఆనందంగా పాల్గొనే విధంగా చిన్న చిన్న ఆటలు,వినోదాత్మక కార్యక్రమాలు,పాటలు నిర్వహించారు. అనంతరం వయోధికులతో కేక్ కట్ చేయించి వారిని ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమాలు వృద్ధులలో మానసిక ఉల్లాసాన్ని పెంచడంతో పాటు సామాజిక పరిచయాలు పెరిగేందుకు సహాయపడ్డాయి. తదుపరి,వారి అభిరుచిని దృష్టిలో ఉంచుకొని ఇష్టమైన ఆహార పదార్థాలను ప్రత్యేకంగా వడ్డించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులు మాట్లాడుతూ,ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు ఈ సంతోషకరమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం ముగిసిన తర్వాత, ప్రతి వయోధికుడినీ క్షేమంగా,గౌరవంతో తిరిగి ఆయా వృద్ధాశ్రమాలకు చేరవేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో,అలాగే సంకల్ప ఆర్గనైజేషన్, వసుంధర డైమండ్స్ వారి సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. వృద్ధుల ఆనందం, సంతోషభావం,వారి ముఖాలపై కనిపించిన చిరునవ్వులు ఈ కార్యక్రమానికి నిజమైన విజయపతాకాన్ని అందించాయి.

# ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నాం

## : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు,వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.


# చౌదరిగూడ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు

# సమర్పించిన తాళ్ల భార్గవి శ్రీనివాస్..

**ప్రజలకు సేవ చేయడానికి మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి..**

**ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తా..**





**ప్రజావినికిడి,(శంషాబాద్):నవంబర్ 27,**ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని చౌదరిగూడ సర్పంచ్ అభ్యర్థిచౌదరిగూడ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల భార్గవి శ్రీనివాస్ అన్నారు.సర్పంచ్ అభ్యర్థిని మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్ బలపరిచారు.చౌదరిగూడ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్ల భార్గవి శ్రీనివాస్ నామినేషన్ పత్రాలు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు.ఈ సందర్భంగా తాళ్ల భార్గవి శ్రీనివాస్ మాట్లాడుతూ నర్కుడ చౌదరిగూడ ఉమ్మడి గ్రామపంచాయతీలో వార్డు సభ్యునిగా పనిచేసిన అనుభవం రాజకీయ నేపథ్యం గ్రామ సమస్యలు పరిష్కరించగల అనుభవం తాళ్ళ భార్గవి-శ్రీనివాస్ గ్రామ అభివృద్ధికి సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నారు గ్రామస్తులు ఆశీర్వదిస్తే మీ సేవకై గ్రామ అభివృద్ధికి

నిరంతరం పాటు పడతామని గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు.రాజకీయ అనుభవంతో పాటు అధికారులు నాయకులు ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం సాధ్యమవుతుందని సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని తాళ్ల భార్గవి శ్రీనివాస్ అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్,తాళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ని డీ కొట్టిన ఇసుక లారీ

## -ఒకరికి గాయాలు



**ప్రజావినికిడి,(వాజేడు):**
చెరుకూరు నుండి దర్మవరం ఆర్ అండ్ బి రహదారి పై ఇసుక లారీ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు,చెరుకూరు నుండి ధర్మవరం ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భవాని,ని ఇసుక లారీ డికొనటంతో కాలు విరిగినట్లు స్థానికులు తెలిపారు.మరొకరు గాయాలపాలు అయ్యారని తెలిపారు.ధర్మవరం ఇసుక క్వారికి వచ్చే లారీలు అధిక వేగంతో స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని,మితిమీరిన వేగం,మద్యం మత్తులో లారీలు నడుపుతున్నారని,సింగిల్ రోడ్డు గుంతలా మాయం కావటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని,లారీలను నిలిపివేయాలని స్థానిక ప్రజలు తెలిపారు.విషయం తెలుసుకున్న పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన బాధితురాలుని ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వాహనదారులకు అంతరాయం కలగాకుండా లారీలను రోడ్డుపై కాలి చేయించారు.ఇసుక లారీ డ్రైవర్ ను అదుపులోకి తీసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చెపట్టారు.దర్మవరం రోడ్డు ప్రయాణం ప్రమాదం అనే వార్త ప్రజావినికిడి ప్రచూరించిన సంగతి తెలిసిందే ఇప్పటికైనా అధికారులు లారీలను నియంత్రించాలని ప్రయాణికులు కోరుచున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు

# తగిన ప్రాతినిత్యం కల్పించాలి..

## పంది వెంకట్రాంరెడ్డి..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు తగిన ప్రాతినిత్యం కల్పించాలి అని, ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి డిమాండ్ చేసారు. ఉద్యమకారులు లేనిదీ తెలంగాణను ఉహించుకోలేమని చెప్పారు,కాబట్టి ఉద్యమకారులను గుర్తించి సర్పంచు, వార్డ్ మెంబెర్ స్థానాలల్లో అవకాశం కల్పించాలని అన్ని రాజకీయ పార్టీలను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల అధ్యక్షులు దొడ్డి రవీందర్,పట్టణ అధ్యక్షులు ఏ.శ్రీనివాస్ రెడ్డి,బి.సి.సంఘం అధ్యక్షుడు మేకల వెంకటేష్,రవికుమార్ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరినగర్ లో నూతన గృహప్రవేశ నికి హాజరైన

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 127 డివిజన్,గిరినగర్ లో గరిగే శేఖర్ ముదిరాజ్ నూతన గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొనడం జరిగింది.
అనంతరం నూతన గృహప్రవేశం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ నాయకులు,గరిగే శేఖర్ ముదిరాజ్ కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్ని కృష్ణ పార్క్ ప్రారంభమించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 22 వ డివిజన్ లో ఉన్ని కృష్ణ పార్క్ పూర్తిగా పాడువటంతో నిరుపయోగం ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో పార్క్ సుందరికరుణకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించి పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో(ఎన్ ఎమ్ సీ) అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, (ఎన్ ఎమ్ సీ)మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా ఆలేటి శ్రీనివాస్,22 వ డివిజన్ అధ్యక్షులు వరుగని వాసు,23 వ డివిజన్ అధ్యక్షులు రమేష్,మేడశ్రీనివాసరావు,వీరయ్య,మధు, సత్య,రాము,మల్లేష్,భవాని ప్రసాద్ రమేష్ (స్టీల్ )ప్రశాంత్ రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# "మిస్టర్ లెజెండ్" బాడీ బిల్డర్ పోటీలు షాద్ నగర్ కే గర్వకారణం

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" "షాద్ నగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్" ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్**

**చాంపియన్‌షిప్ పోటీల పోస్టర్లు కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే**

**చాంపియన్‌షిప్ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా హాజరుకానున్న బాడీ బిల్డర్లు**

**ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన జిమ్ ట్రైట్కనర్లు అబ్దుల్ ఖాదర్ జిలాని, మహమ్మద్ హబీబుద్ధిన్**

**డిసెంబర్ 21న బుగ్గారెడ్డి గార్డెన్ లో రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలు**








**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
జీవితంలో ఆరోగ్యం కన్నా గొప్ప సంపద సృష్టిలో ఏది లేదని ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని,శరీర సౌష్టవాన్ని పెంచుకోవాలని తద్వారా దీనిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వచ్చేందుకు "మిస్టర్ లెజెండ్" పేరిట బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ లాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో "మిస్టర్ లెజెండ్" టైటిల్ పేరిట రాష్ట్రస్థాయి బాడీ బిల్డర్స్ ఛాంపియన్షిప్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ తదితర కరపత్రాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా విడుదల చేశారు.పట్టణ కాంగ్రెస్ సీనియర్ నేత చెంది తిరుపతిరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.పోస్టర్లు కరపతులను విడుదల చేసిన అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ,శరీర సౌష్టవాన్ని (బాడీ బిల్డింగ్) నేటి యువతీ యువకులు పెద్ద ఎత్తున ముందుకు వస్తుండడం శుభ పరిణామం అని అన్నారు.షాద్ నగర్ ఇలాంటి ప్రాంతంలో ప్రజల ఆరోగ్యం కోసం జిమ్స్ ఏర్పాటు చేసి వాటి ద్వారా యువతీ యువకులను ప్రోత్సహిస్తూ బాడీ బిల్డింగ్ పోటీలను రాష్ట్రస్థాయిలో ఇక్కడ నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని ఈ కార్యక్రమానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు.డిసెంబర్ 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమై ఈ కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా జిమ్ ట్రైనర్లు అదేవిధంగా కార్యక్రమాల నిర్వహకులు అబ్దుల్ ఖాదర్ జిలాని, మహమ్మద్ హబీబుద్ధిన్ లు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని అన్నారు.పహిల్వాన్ల పోటీలు ఎంతో రసవతారంగా ఉంటాయని వారి శరీర సౌష్టవాన్ని చూసేందుకు చాలామంది ఆసక్తి కనబరుస్తారని రాష్ట్రస్థాయిలో ఈ పోటీలు స్థానికంగా జరగడం మంచి పరిణామం అని అన్నారు.యువతీ యువకులు కచ్చితంగా తమ ఆరోగ్యాల పై శ్రద్ధ పెట్టాలని జిమ్ ట్రైనర్లు చెప్పే విధంగా నడుచుకొని బాడీ బిల్డింగ్ చేయాలని ఇక్కడి స్థానిక యువతీ యువకులు బాగా కష్టపడి ఈ ప్రాంతానికి పేరు తీసుకురావడం సంతోషంగా ఉందని అన్నారు.

### రాష్ట్రస్థాయిలో ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నాం

మిస్టర్ లెజెండ్ పేరిట రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు షాద్ నగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులు,ఎస్ఎం ఫిట్నెస్ క్లబ్స్ ట్రైనర్లు అబ్దుల్ ఖాదర్ జిలాని, మహమ్మద్ హబీబుద్ధిన్ మీడియాకు వివరించారు.డిసెంబర్ 21వ తేదీన జరిగే ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు బాడీ బిల్డర్లను పెద్ద ఎత్తున ఆహ్వానించడం జరిగిందని ఆయన క్లబ్బులకు సంబంధించిన అనేకమంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ముఖ్యంగా బాడీ బిల్డింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 25వేల రూపాయలు,రెండు బహుమతిగా 15 వేల రూపాయలు, అదేవిధంగా మూడో బహుమతి కి కూడా నగదు పురస్కారాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.పోటీలలో పాల్గొన్న వారికి ధృవపత్రాలతో పాటు మెడల్స్ అందజేస్తామని తెలిపారు.ఎంట్రీ ఫీజు మాత్రం 1500 రూపాయలు ఉంటుందని వారు పేర్కొన్నారు.ఈ పోటీలకు షాద్ నగర్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ ఆసిఫ్,4కే ఫిట్నెస్ క్లబ్ మహబూబ్ నగర్ కు చెందిన మధుకర్ రెడ్డి, డి ఎలైట్ జిమ్ నిర్వాహకులు ముస్తాక్ హుస్సేన్,కింగ్ జిమ్ నిర్వాహకులు మహమ్మద్ ఖాసిం, అల్ఫా జిమ్ మహేష్, ఆర్ఎల్ఎం ఫిట్నెస్ క్లబ్ శివ,ఏ వన్ టూ స్టార్ జిమ్ చేగురు నిర్వాహకులు యాదయ్య,కొత్తూరు ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు అరుణ్ కుమార్,స్టార్ జిమ్ నందిగామ నిర్వాహకులు మహమ్మద్ రియాజ్, ఎస్ఎం ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు ఆర్షద్ అలీ,జేపి ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు మొహమ్మద్ రవుఫ్ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని ఇంకా అనేక మంది ప్రముఖులు స్థానికులు ఈ కార్యక్రమానికి హాజరవుతానని వారు పేర్కొన్నారు.పోటీలకు సంబంధించిన కరపత్రాలు పోస్టర్లను విడుదల చేసినందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదే విధంగా యువ నాయకుడు చెంది తిరుపతి రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు షకీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 గాజులరామారం డివిజన్ హెచ్.ఎ.ఎల్ వెస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఫ్రీ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురు స్వామి ఆంజనేయులు హెచ్ఎఎల్ కాలనీ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ బొమ్మ ఇమిడి రవినీ నిర్దోషిగా చట్ట ప్రకారం బయటకు తీసుకువస్తా

### హైకోర్టు న్యాయవాది రాజారావు



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
ఐ బొమ్మ ఇమిడి రవినీ త్వరలో నిర్దోషిగా చట్ట ప్రకారం బయటకు తీసుకురానున్నట్లు హైకోర్టు న్యాయవాది పెటెటి రాజారావు తెలిపారు.ఇమిడి రవి తరపున కోర్టులో తన వాదన వినిపించి చట్టపరంగా బయటకు తీసుకరానున్నట్టు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ప్రతి ఒక్కరికి చట్టాన్ని, న్యాయాన్ని, న్యాయస్థానాన్ని గౌరవించాల్సిన బాధ్యత అందరికి ఉందని అన్నారు. చట్టం అనేది ఎవరి చుట్టం కాదని చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. ఐ బొమ్మ ఇమిడి రవిని ఎన్కౌంటర్ చేయమనే హక్కు సినీ ప్రముఖులకు లేదన్నారు.



## కొత్తూర్ మున్సిపాలిటీలో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**ప్రజావినికిడి,(కొత్తూర్):**ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని 2వ వార్డ్ మంగలి సునీత,10వ వార్డ్ కోట భవాని,12వ వార్డు పాశం పార్వతమ్మ నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశానికి గురువారం కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే శంకరన్న సహకారంతో గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ,గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఆరు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేశామని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ళ సురేందర్,ఇందురి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ జగన్,గోవింద్ నాయక్,తుప్పర రమేష్,చిలకమారి నరసింహ,ఎమ్మె సత్తయ్య,మణియ్య,మేకల రవీందర్ యాదవ్,రాజా శేఖర్ రెడ్డి,తుప్పర బాలరాజు,జనిగ శివ,పెంటయ్య యాదవ్,కసిగని అనిల్,కూన శివ కుమార్ గౌడ్,రాములు గౌడ్,కోస్గి దశరథ్,పాశం కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ శంకర్ గౌడ్,నరసింహ గౌడ్,ఆంజనేయులు గౌడ్,చింత సాయి తేజేశ్వర్,ప్రకాశ్,గాలిగని ప్రవీణ్,రాజేందర్,మహిపాల్,కోస్గి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం అంటే బాంధవ్యం కాదు.. భవితవ్యం..

**బాల్యవివాహాలు ఆపేద్దాం..నారీ శక్తిని చాటుదాం..**

**షాద్ నగర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు..**

**ప్రత్యేక ప్రచారం ప్రారంభించిన ఫరూక్ నగర్ ఎంపీడీవో బన్సీలాల్**

**బాల్యవివాహాలకు శాశ్వత విముక్తి కల్పించే దృక్పథం..**

**ఆకట్టుకుంటున్న మహిళా శిశు సంక్షేమ శాఖ**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బాల్య వివాహం భవితవ్యాన్ని బంధి చేస్తుంది.చిన్న వయసులో పెళ్లి ఆరోగ్యాలకు ప్రమాదంగా మారుతుంది.నారీశక్తి వంటింటికి పరిమితమైపోతుంది.. అందుకే దీనిని రూపు మాపాలని కృత నిశ్చయంతో ముందడుగు వేసింది మహిళా,శిశు సంక్షేమ శాఖ..రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం బలి వివాలకు వ్యతిరేకంగా ప్రచార రథాన్ని ఏర్పాటు చేశారు. విభజన రధాన్ని ఫరూక్ నగర్ ఈ వీడియో బన్సీలర్ చేతుల మీదుగా ప్రారంభించారు. వృద్ధులు,వికలాంగుల శాఖ సౌజన్యంతో ఒక ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల్లో చైతన్యం తెచ్చే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తుంది.బాల్య వివాహం అనే వేడుక బాల్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందని,చిన్న వయసులో పెళ్లి చిన్న తప్పు కాదు.పెద్ద ప్రమాదమని పలు నినాదాలతో గ్రామీణ ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. బాల్యవివాహాలను ఆపండి అంటూ బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలు,బాల్య వివాహాలు చేయడం వల్ల తీసుకోబడే చట్ట పరమైన చర్యలు సూచిస్తూ కరపత్రాలను తయారుచేసి ఊరురా పంచుతున్నారు.మారుతున్న కాలంతో పాటు గ్రామీణ ప్రజలు మారి ఇలాంటి వివాహాలకు బాలికలను దూరంగా ఉంచి చక్కని చదువుల ద్వారా వారికి భవిష్యత్తు అందించాలన్న లక్ష్యంతో షాద్ నగర్ ఐసిడిఎస్ శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయం.వంద రోజులపాటు బాల్య వివాహాలపై అవగాహన చేసేందుకు ప్రణాళిక రూపొందించారు. ఎంపీడీవో బస్సుల ప్రచార రథం ప్రారంభించిన కార్యక్రమంలో సుపరిండెండెంట్ శ్రీనివాస్,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ వెంకటమ్మ, విజయలక్ష్మి, సంధ్యారాణి,దివ్య, లక్ష్మీబాయి,అండాలు, పద్మ,శివరాణి, జయలక్ష్మి, సమంత, జ్యోత్స్న, గీత ఐసిపిఎస్ ప్రశాంతి బృందం పాల్గొన్నారు.

### వివాహాలను అడ్డుకోవాల్సిందే..

బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన అడ్డుకునే దిశగా వాటి నియంత్రణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుందనీ అధికారులు ప్రభుత్వ సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురుషుడి వివాహ వయస్సు 21 సంవత్సరాలు కాగా, స్త్రీల వివాహ వయసు 18 ఏళ్లు తప్పనిసరిగా ఉండాలని నిర్ణయించింది.ఈ క్రమంలోని ఎక్కడ బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం అందిన జిల్లా బాలల సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో అధికారులు అక్కడికి చేరుకొని ఈ వివాహాలను అడ్డుకుంటున్నారు. వివాహాలను అడ్డుకోవడమే కాకుండా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. బాల్య వివాహం చేసినా,అందుకు ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా ఎక్కడ జరిగిన సమాచారం అందించేలా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, సర్పంచులను సహకరించాలని కోరుతున్నారు. ఇలాంటివి పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు ముందడుగు వేస్తున్నారు.దీనివల్ల భవిష్యత్తులో బాల్యవివాహాలు పెద్ద ఎత్తున తగ్గుముఖం పట్టేందుకు అవకాశం ఉంది.

## 2010కి ముందు ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి..

### ఎమ్మెల్సీ మల్క కొమరయ్య..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
2010కి ముందు నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టెట్ అర్హత విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు లేఖ రాసి విజ్ఞప్తి చేశారు.2010కి ముందు నియమితులైన టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఉండగా,ఇటీవల సుప్రీం కోర్టు తీర్పుతో మినహాయింపు లేకుండా పోయిందని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆందోళనను వ్యక్తంచేశారు.మల్క కొమరయ్య లేఖలో ప్రస్తావించిన మరికొన్ని కీలక అంశాలు 2009లో అమలులోకి వచ్చిన పిల్లల ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం స్పష్టంగా 31-03-2010 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ అర్హతను తప్పనిసరి చేసింది.2010కి ముందు నియమితులైన వారికి ఈ నిబంధన వర్తించదని ఆ చట్టంలో ఉందని గుర్తు చేశారు.అయినప్పటికీ, వివిధ కోర్టు తీర్పులు, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు కూడా టెట్ అర్హత పరీక్షను తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలో ఉన్న వేలాది మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా సేవలందిస్తున్న టీచర్స్ పై ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానాన్ని తిరోగమన చట్ట ప్రక్రియ ద్వారా అమలు చేయడం సహజ న్యాయ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధం అని ఆయన లేఖలో పేర్కొన్నారు.ఉపాధ్యాయుల గౌరవం,సేవా భద్రత,మానసిక ఆరోగ్యం,వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని టెట్ బంధనం నుంచి పూర్తిగా మినహాయించాలని మల్క కొమరయ్య కేంద్ర విద్యాశాఖ మంత్రి దర్మేంద్ర ప్రధాన్ ని ఆ లేఖలో కోరారు.

# సత్యనగర్ కాలనీలో కంటమహేశ్వర ఆలయ ధ్వజస్తంభ ఆవిష్కరణోత్సవం





**ప్రజావినికిడి,(కొత్తపేట):ప్రతినిధి**,కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్యనగర్ శ్రీ శ్రీ శ్రీ సురమాంబిక కంటమహేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ఆవిష్కరణోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ హాజరయ్యారు. కార్పొరేటర్ ఆలయం అభివృద్ధి అదేవిధంగా అవసరమైన సదుపాయాల కోసం పూర్తి సహకారం అందిస్తామని దేవాలయ కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారుగా 400 మంది పైగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,కాటా కుటుంబ సభ్యులు, స్థానికులు,భక్తులు మరియు మాజీ ఎల్బీనగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు గౌడ్, కొత్తపేట మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్,లింగాల నరేందర్ గౌడ్, కోయిగూర ప్రభాకర్ గౌడ్,ఇంద్రాల తులసి దాస్ గౌడ్,వజీర్ గోపి గౌడ్,రాచకొండ రాధిక, బిజెపి నాయకులు వెంకట్ రెడ్డి, నాయకోటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని బలపరచేది ఓటే

## ప్రతి ఓటరూ తప్పకుండా ఓటేయాలి :రాపోలు లింగస్వామి పిలుపు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ప్రజల్లో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ఆర్ టి ఐ రక్షక్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపోలు లింగస్వామి శక్తివంతమైన పిలుపునిచ్చారు.
గురువారం హైదరాబాద్‌లో తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన, ప్రతి ఓటరికి తన ఓటు భవిష్యత్తును తీర్చిదిద్దే ఆయుధమని స్పష్టం చేశారు.

**"ఓటు అంటే కేవలం గుర్తు కాదు%ౌ%**
**అది భవిష్యత్తును మార్చే శక్తి"**

ఓటు అనేది పౌరుడి చెంత ఉన్న అత్యంత విలువైన హక్కు.ఒక గ్రామం అభివృద్ధి ఎలా ఉండాలి,నాయకత్వం ఎవరి చేతుల్లో ఉండాలి అనే నిర్ణయం ఓటే చేస్తుంది.ప్రజలు ఓటు హక్కును వినియోగించకపోతే ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది అని లింగస్వామి అన్నారు.
సద్వినియోగం చేసిన ప్రతి ఓటు సమాజానికి బలం ఓటు హక్కును నిర్లక్ష్యం చేయడం భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతుందని,ఓటు అనేది మన సమస్యలను పరిష్కరించగల నాయకుడిని ఎన్నుకొనే అవకాశము. నిజాయితీ,పారదర్శకత,సేవాభావం కలిగిన నాయకుడిని ఓటేస్తే మాత్రమే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది" అని ఆయన పేర్కొన్నారు."ఓటేయడం మన బాధ్యత%ౌ%మన కుటుంబం,మన గ్రామం పట్ల మన కర్తవ్యం
ఓటు వేయడం ప్రభుత్వంపై మాత్రమే నిర్భరించకుండా,ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల రోజున చిన్న కారణాలకు లోబడుతూ ఓటు వేయకపోవడం చాలా పెద్ద తప్పు...కుటుంబ సభ్యులందరితో కలిసి పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తప్పకుండా ఓటేయాలి.ఇది మన గ్రామం,మన భవిష్యత్తుకి పెట్టుబడి అని తెలిపారు.
మంచి నాయకుడిని ఎన్నుకోవడం ప్రజ చేతుల్లోనే
సర్పంచ్ ఎన్నికలు గ్రామ పరిపాలనకు కీలకం కావడంతో, ప్రజల కోసం పనిచేసే, సమస్యలను అర్థం చేసుకునే, పారదర్శకతతో నడుచుకునే నాయకులు అవసరం. అలాంటి నాయకులను గుర్తించి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని లింగస్వామి అభిప్రాయపడ్డారు.
ప్రతి ఓటరు ఓటేస్తేనే గ్రామం ముందుకు సాగుతుందిఅభివృద్ధి,సంక్షేమం, శాంతి ఇవి అన్నీ ఓటుతోనే వస్తాయని, అందుకే ప్రతి ఓటరు తన బాధ్యతను నిర్వర్తించాలని ఆయన మరొకసారి విజ్ఞప్తి చేశారు.

# అమరావతి దేవతల రాజధాని

**రెండు దశల్లో రూ.260 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు**

**రెండేళ్లలో ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని టీటీడీకి సూచన**

**రాజధాని కోసం భూములిచ్చిన రైతులను అభినందించిన ముఖ్యమంత్రి**



అమరావతి **నవంబర్, 27,ప్రజావినికిడి**
రాజధాని అమరావతిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని తిరుమల తరహాలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రూ.260 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయ విస్తరణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ బృహత్తర కార్యాన్ని రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజధాని రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ విస్తరణ పనులను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. తొలి దశలో రూ.140 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం,ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ వంటి నిర్మాణాలు చేపడతారు. ఇక రెండో దశలో రూ.120 కోట్లతో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, భారీ అన్నదాన సముదాయం, యాత్రికుల విశ్రాంతి భవనాలు, అర్చకులు-సిబ్బంది నివాస గృహాలు, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సదుపాయాలను అభివృద్ధి చేస్తారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతోనే రాజధానికి అమరావతి అని పేరు పెట్టామని గుర్తు చేశారు."దేవతల రాజధాని అమరావతే మన రాజధానిగా ఉండాలని సంకల్పించాం. కృష్ణానది ఒడ్డున 25 ఎకరాల్లో 2019లోనే ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కానీ గత ప్రభుత్వం విధ్వంసం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని త్యాగం చేస్తే, వారికి గత ఐదేళ్లు నరకం చూపించారు. ఆ వెంకన్ననే నమ్ముకున్న రైతులు 'న్యాయస్థానం టు దేవస్థానం' పేరుతో పాదయాత్ర చేశారు. వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని అన్నారు.తాను శ్రీవారికి పరమ భక్తుడినని, తమ ఇంటి దైవం ఆయనేనని చంద్రబాబు తెలిపారు. "మా ఇంటి నుంచి చూస్తే శేషాచల పర్వతం కనిపిస్తుంది. చిన్నప్పటి నుంచి స్వామిని చూస్తూ పెరిగాను. స్వామికి అప్రతిష్ఠ తెచ్చే ఏ పనీ చేయను, ఎవరినీ చేయనివ్వను. తప్పు చేస్తే ఆయనే ఈ జన్మలో శిక్షిస్తాడు. నాడు స్వామివారి సేవకు వెళ్తుంటే నక్సలైట్లు 23 క్లైమోర్ మైన్లు పేల్చినా, ఆ స్వామి దయ వల్లే ప్రాణాలతో బయటపడ్డాను" అని నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. తిరుమలలో ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుడితే, తాను స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమాన్ని ప్రారంభించానని చెప్పారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణాన్ని చేపడతామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో శ్రీవారి ఆలయాలను నిర్మించేందుకు ప్రణాళికలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ముంబైలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయాన్ని నిర్మిస్తోందని ఉదహరించారు. భక్తులు కూడా ఆలయ నిర్మాణాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా, సంపదతో వర్ధిల్లాలని ఆ స్వామిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

## డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్

హైదరాబాద్, **నవంబర్, 27,ప్రజావినికిడి**
దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50 నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకున్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఢిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది. ముందస్తు పక్కా సమాచారంతో ఈగిల్ బృందం అక్కడి పోలీసుల సహకారంతో దీనిని చేపట్టింది. నైజీరియన్లను విచారిస్తే మరిన్ని వివరాలు రాబట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు.
-----

# ఎస్సీ,ఎస్టీలకు మాదిరి దివ్యాంగులకు రక్షణ


## కఠిన చట్టాలు అవసరమన్న సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ, **నవంబర్, 27,ప్రజావినికిడి** దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు.రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

## నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ! -మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు



హైదరాబాద్, **నవంబర్, 27,ప్రజావినికిడి**
తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి - భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది. అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది. నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది.పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మొత్తం ప్రక్రియ డిసెంబర్ 17తో ముగుస్తుంది. ఓటర్లు తమ హక్కును వాడుకోవాలని ఎస్ఈసీ పిలుపునిచ్చింది.

# ప్రమాదవశాత్తు బాస్కెట్‌బాల్ ప్లేయర్ మృతి



హరియాణాలో విషాదం జరిగింది. ఆ రాష్ట్రానికి చెందిన హార్దిక్ (16) అనే జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు ప్రాక్టీస్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ బాస్కెట్‌బాల్ హూప్ పోల్ మీద పడడంతో కోర్టులోనే మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. 16 ఏళ్ల బాస్కెట్‌బాల్ ఆటగాడు హార్దిక్ లఖన్ మజ్రా గ్రామంలోని స్పోర్ట్స్ గ్రౌండ్‌లో బాస్కెట్‌బాల్ కోర్టులో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లాడు. ప్రాక్టీస్ సమయంలో బాస్కెట్‌బాల్ హూప్‌ను పట్టుకొని వేలాడుతుండగా, అకస్మాత్తుగా పోల్ విరిగి అతడి ఛాతిపై పడింది. దీంతో హార్దిక్ అక్కడికక్కడే కుప్పకూలాడు. ఆ సమయంలో అక్కడే కోర్టులో ఉన్న ఇతర ప్లేయర్లు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే హార్దిక్ మృతి చెందినట్లు తెలుస్తోంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. స్కెట్‌బాల్‌లో అద్భుతమైన ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్న హార్దిక్ భారత జట్టుకు ఎంపికయ్యాడు. అతను ఇటీవల భారత జట్టు శిబిరం నుంచి తిరిగి వచ్చి, రానున్న పోటీలకు సన్నద్ధమవుతున్నాడు. కానీ ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుమారుడు బాస్కెట్‌బాల్‌లో అద్భుతంగా రాణించి పేరు సంపాదిస్తాడనుకుంటే, విధి ఇలా చేసిందంటూ అతడి తల్లిదండ్రులు విలపించారు. కాగా, హార్దిక్‌కు ఒక తమ్ముడు ఉన్నాడు. అతను కూడా మంచి బాస్కెట్‌బాల్ ఆటగాడే కావడం విశేషం. కాగా, రెండు రోజుల కిందట అదే రాష్ట్రం జజ్జర్ జిల్లాలోని బహదూర్‌గఢ్‌లోని హెూషియార్ సింగ్ స్పోర్ట్స్ స్టేడియంలో ఇలాంటి ఘటనే జరిగింది. 15ఏళ్ల అమన్ అనే బాస్కెట్‌బాల్ ఆటగాడు కూడా ఇదే తరహాలో ప్రాణాలు కోల్పోయాడు. కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో అమన్‌పై బాస్కెట్‌బాల్ స్తంభం మీద పడడంతో మృతి చెందాడు. దీంతో హరియాణాలో క్రీడా మౌలిక సదుపాయాల పరిస్థితులపై అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్వహణ పనులు సకాలంలో జరిగితే ఇలాంటి ప్రమాదాలు జరిగేది కావని అభిప్రాయపడుతున్నారు.

# సారీ ఫ్యాన్స్.. క్షమించండి

**● టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్**




భారత క్రికెట్ అభిమానులకు టీమిండియా టెస్ట్ వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ క్షమాపణలు చెప్పాడు. సౌతాఫ్రికాతో రెండు టెస్టుల సిరీస్‌లో అంచనాలకు తగ్గట్లు రాణించలేకపోయామని, తమను మన్నించాలని కోరాడు. గౌహతి వేదికగా బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో సౌతాఫ్రికా 408 పరుగుల భారీ తేడాతో టీమిండియాను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో సౌతాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ గెలుపొందింది. వరుసగా రెండో ఏడాది టెస్ట్ సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. దాంతో టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ సిరీస్‌కు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో దూరమవడంతో వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ జట్టును నడిపించాడు. కానీ 93 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే ఏన్నడు లేని పరాజయాన్ని టీమిండియా చవిచూసింది. ఈ క్రమంలోనే అభిమానులకు క్షమాపణలు చెబుతూ రిషభ్ పంత్ సోషల్ మీడియా వేదికగా ఓ సుదీర్ఘ పోస్ట్ పంచుకున్నాడు. 'గత రెండు వారాలుగా మేం సరిగ్గా ఆడలేదనేది నగ్న సత్యం. జట్టుగా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాలని, కోట్లాది మంది భారతీయుల ముఖాల్లో చిరునవ్వు తీసుకురావాలని కోరుకుంటాం. కానీ ఈ సారి మేం మీ అంచనాలను అందుకోలేకపోయాం. అందుకు మమ్మల్ని క్షమించండి. కానీ క్రీడల్లో ఓటమి ఎప్పుడూ జట్టుగా.. వ్యక్తిగతంగా గుణపాఠం నేర్పుతుంది. మరింత మెరుగవ్వాలని విషయాన్ని సూచిస్తుంది. భారత్ దేశానికి ప్రాతినిథ్యం వహించడం మా జీవితాల్లోనే మాకు దక్కిన అతిపెద్ద గౌరవం. ఈ జట్టు సామర్థ్యం ఏంటో మాకు తెలుసు. మేం మరింత కష్టపడుతాం. మా ఆటపై మరింత ఫోకస్ పెడ్తాం. వ్యక్తిగతంగా జట్టుగా నేలకు కొట్టిన బంతిలా తిరిగి వస్తాం. మీ అమితమైన మద్దతు, ప్రేమకు ధన్యవాదాలు. జైహింద్'అని పంత్ తన సుదీర్ఘ పోస్ట్‌లో పేర్కొన్నాడు. టెస్ట్ సిరీస్ కోల్పోయిన టీమిండియా.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్ధమవుతోంది. నవంబర్ 30న రాంచీ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్‌తో కోహ్లీ, రోహిత్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. బుమ్రా, సిరాజ్, శుభ్‌మన్ గిల్‌కు రెస్ట్ ఇచ్చారు. కేఎల్ రాహుల్ భారత జట్టును నడిపించనున్నాడు.

# నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే

**● భారత కోచ్ గంభీర్ సంచలన కామెంట్స్**



గువాహటి టెస్టులో సౌతాఫ్రికాపై భారత్ ఘోర ఓటమి చవిచూసింది. 408 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. పరుగుల పరంగా టెస్టు క్రికెట్ చరిత్రలో టీమ్‌ఇండియాకు ఇదే అతి పెద్ద ఓటమి. దీంతో సౌతాఫ్రికాతో రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. అయితే ఈ సిరీస్ ఫలితంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అతడి కోచింగ్ పీరియడ్‌లోనే గతేడాది స్వదేశంలో న్యూజిలాండ్‌పైనా 3-0తో భారత్ క్లీన్‌స్వీప్ అయ్యింది. ఒక కోచ్ పీరియడ్‌లో స్వదేశంలో భారత్ రెండుసార్లు క్లీన్‌స్వీప్ అవ్వడం ఇదే తొలిసారి. దీంతో గంభీర్‌పై ఒత్తిడి పెరుగుతోంది. అతడు తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలే వల్లే జట్టుకు ఈ పరిస్థితి అంటూ నెటిజన్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో సౌతాఫ్రికాతో రెండో టెస్టు మ్యాచ్ అనంతరం స్వయంగా గంభీర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో కోచ్‌గా తన భివిష్యత్ ఏంటని మీడియా ప్రశ్నించగా, గంభీర్ సంచలన కామెంట్స్ చేశాడు. నా భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవాల్సింది బీసీసీఐనే. అంతిమంగా భారత్‌లో క్రికెటే ముఖ్యం. నేను కాదు. ఈ విషయాన్ని నేను కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజే చెప్పాను. ఈరోజు కూడా అదే చెబుతున్నా. అయితే ఇంగ్లాండ్ సిరీస్‌లో అద్భుతమైన ఫలితాలు రాబట్టింది కూడా మేమే అనే విషయాన్ని జనాలు అని మర్చిపోతున్నారు. కానీ అందరూ న్యూజిలాండ్ సిరీస్ గురించే మాట్లాడుతున్నారు'అలా అయితే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ ట్రోఫీలు కూడా గెలిచింది నా కోచింగ్ పీరియడ్‌లోనే. ఇప్పుడున్న జట్టులో కుర్రాళ్లే ఎక్కువ. వాళ్లకు ఉన్న అనుభవం తక్కువ. కుదురుకోవడానికి వాళ్లకు కాస్త సమయం పడుతుందని నేను ఇదివరకే చెప్పాను. కుర్రాళ్లకు ఇంకా టైమ్ ఇవ్వాలి. అయినా ఓటమిపై అందర్నీ నిందించాలి. ఓటమికి అందరిదీ బాధ్యతే' అని గంభీర్ అన్నాడు. తాజా ఓటమితో భారత్ స్వదేశంలో ఆడిన గత 7 మ్యాచ్‌ల్లో ఐదింట ఓటమిపాలైంది. ఇక గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్న తర్వాత 19 టెస్టుల్లో 10 మ్యాచ్‌ల్లో టీమ్‌ఇండియా ఓడింది. గతేడాది స్వదేశంలో భారత్, న్యూజిలాండ్‌ను ఢీ కొట్టింది. ఆ సిరీస్‌ను కూడా 3-0తో కోల్పోయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటలోనూ భారత్ విఫలమైంది. ఆసీస్‌తో ఆడిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా 1- 3 కోల్పోయింది. అయితే ఈ ఏడాది యంగ్ ప్లేయర్లతో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్‌ఇండియా మంచి ఫలితం రాబట్టింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. స్వదేశంలో సౌతాఫ్రికాపై వైట్‌వాష్‌కు గురికావడం భారత్‌కు 25ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా సౌతాఫ్రికా 2000 సంవత్సరంలో భారత్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. అంతేకాకుండా ఈ సిరీస్‌లో రెండు టెస్టుల్లోనూ భారత్ నుంచి ఏ ఒక్క బ్యాటర్ కూడా మూడంకెల స్కోర్ అందుకోలేదు. గత 30ఏళ్లలో స్వదేశంలో టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా ప్లేయర్లు సెంచరీ చేయకపోవడం ఇదే తొలిసారి.

# అత్యంత ఖరీదైన క్రీడాకారిణిగా దీప్తి శర్మ




మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం మార్క్యీ ప్లేయర్స్‌తో ప్రారంభమైంది, ఈ కేటగిరీలో మొత్తం 8 మంది క్రీడాకారులు ఉన్నారు. 7 మార్క్యీ క్రీడాకారులకు వారి జట్లు లభించాయి, అయితే ఈ రౌండ్‌లో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అలీసా హీలీని ఎవరూ కొనలేదు. ఈ రౌండ్‌లో అత్యంత ఖరీదైన క్రీడాకారిణి ఆల్ రౌండర్ దీప్తి శర్మ, యూపీ వారియర్స్ ఆమె కోసం ఆటీఎం ని ఉపయోగించింది. దీప్తి శర్మ తిరిగి యూపీ వారియర్స్‌కు వెళ్లడంపై సంతోషం వ్యక్తం చేస్తూ జియోహాట్‌స్టార్‌లో మాట్లాడుతూ, "చాలా బాగుంది. నేను యూపీకి చెందినదాన్ని, కాబట్టి ఏదో ఒక విధంగా ఈ జట్టుతో నాకు అనుబంధం ఉంది. ఇక్కడి నిర్వహణ చాలా బాగుంది. మహిళల ప్రీమియర్ లీగ్ నా ప్రదర్శనను మెరుగుపరచడానికి చాలా సహాయపడింది." దీప్తి శర్మ మహిళల ప్రీమియర్ లీగ్ 2026 వేలం జాబితాలో మూడో స్థానంలో ఉంది, ఆమెకు ముందు అలీసా హీలీని ఎవరూ కొనలేదు. హీలీని కొనకపోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది. చాలాసేపు దీప్తిపై కూడా ఏ జట్టు బిడ్ వేయలేదు, చివరకు ఢిల్లీ ఆమెపై ఆమె బేస్ ప్రైస్‌తో బిడ్ వేసింది. ఆ తర్వాత ఏ జట్టు ఆసక్తి చూపించకపోవడంతో ఆమె ఢిల్లీకి అమ్ముడుపోయింది. కానీ యూపీ ఆమెపై ఉపయోగించింది, ఆ తర్వాత ఢిల్లీ తన తుది ధర 3 కోట్ల 20 లక్షల రూపాయలుగా పేర్కొంది. యూపీ ఉపయోగిస్తూ దీప్తిని కొనుగోలు చేసింది. మార్క్యీ రౌండ్‌లో యూపీ వారియర్స్ ముగ్గురు ఆటగాళ్లను కొనుగోలు చేసింది. దీప్తి శర్మ (3.2 కోట్లు)తోపాటు ఈ రౌండ్‌లో సోఫీ ఎక్లెస్టన్ (85 లక్షలు), మెగ్ లానింగ్ (1.9 కోట్లు)ను కూడా కొనుగోలు చేసింది. ఈ రౌండ్‌లో గుజరాత్ జెయింట్స్ ఇద్దే ఆటగాళ్లను (సోఫీ డివైన్, రేణుకా సింగ్) తమ జట్టులో భాగం చేసుకుంది. ఆశా శోభనను యుపి వారియర్స్ సొంతం చేసుకుంది. ఇతర జట్లు కూడా శోభనపై ఆసక్తిని వ్యక్తం చేయడంతో ఆమె ధర 30 లక్షల రూపాయల నుంచి 1 కోటి రూపాయలకు పెరిగింది. ఆశా బేస్ ధర 30 లక్షల రూపాయలు ఈ వేలంలో ఆమె మునుపటి ఎడిషన్ కంటే 11 రెట్లు ఎక్కువ డబ్బు అందుకుంది. ఆశా శోభన మార్చి 16, 1991న కేరళలోని త్రివేండ్రంలో జన్మించిన ఆల్ రౌండర్. 34 ఏళ్ల ఆమె ఇప్పటివరకు భారతదేశం తరపున రెండు వన్డేలు, ఆరు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఆమె ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022/23, 2023/24 ఎడిషన్‌లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడింది. ఆశా శోభన ఇప్పటివరకు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సిబి తరపున 15 మ్యాచ్‌లు ఆడి 17 వికెట్లు పడగొట్టింది. ఆమె బ్యాటింగ్‌తో అంతగా ఆకట్టుకోలేకపోయినప్పటికీ, ఆమెకు ఆ సామర్థ్యం ఉంది. 2026 ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలంలో ఆశా శోభన దుమ్మురేపింది. గత సంవత్సరం కంటే 11 రెట్లు ఎక్కువ సంపాదించింది. రాబోయే ఎడిషన్ కోసం, ఆమె బేస్ ధర 30 లక్షలుగా నిర్ణయించింది. ఆమె ధర 1 కోటికి చేరుకుంది.

# శ్రీచరణికి కోటి 30 లక్షలు



వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) మెగా వేలంలో టీమిండియా స్టార్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీ చరణికి రూ. 1.30 కోట్ల జాక్‌పాట్ ధర దక్కింది. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా గురువారం జరిగిన మెగా వేలంలో ఈ కడప బిడ్డను ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. రూ. 30 లక్షల కనీస ధరతో వేలంలోకి వచ్చిన శ్రీచరణి కోసం యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తీవ్రంగా పోటీపడ్డాయి. చివరకు ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.30 కోట్ల రికార్డ్ ధరకు సొంతం చేసుకుంది. గత సీజన్‌లోనూ శ్రీ చరణి ఢిల్లీ క్యాపిటల్స్‌కే ఆడింది. రూ. 50 లక్షల భారీ ధరకు ఈ తెలుగు తేజాన్ని ఢిల్లీ కొనుగోలు చేసింది. డబ్ల్యూపీఎల్ 2025 సీజన్‌లో రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడిన శ్రీ చరణి.. 4 వికెట్లతో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చింది. ఈ అద్భుత ప్రదర్శనతోనే టీమిండియాకు ఆడే అవకాశం అందుకున్న శ్రీచరణి ఏకంగా.. మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీకి ఎంపికైంది. మెగా టోర్నీలో 21 ఏళ్ల శ్రీ చరణి అదరగొట్టింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన ఈ ఆంధ్రా అమ్మాయి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. ఈ 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ముఖ్యంగా సెమీస్, ఫైనల్లో ఆమె కట్టుదిట్టమైన బౌలింగ్ టీమిండియా విజయానికి బాటలు వేసింది. ఈ టోర్నీలో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచింది. ఈ ప్రదర్శనే వేలంలో శ్రీ చరణి కోట్లు పలికేలా చేసింది. డబ్ల్యూపీఎల్ చరిత్రలో ఇదే తొలి మెగా ఆక్షన్ కాగా.. మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా వ్యవహరిస్తోంది. ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హీలీతో మెగా వేలం ప్రారంభం కాగా.. ఆమెను తీసుకోవడానికి ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. దాంతో ఆమె తొలి రౌండ్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచింది. మరోసారి ఆమె పేరును వేలం వేసే అవకాశం ఉంది. న్యూజిలాండ్ ప్లేయర్ సోఫీ డివైన్‌ను గుజరాత్ జెయింట్స్ రూ. 2 కోట్లకు కొనుగోలు చేయగా.. కివీస్‌కే చెందిన అమెలియా కేర్‌ను ముంబై ఇండియన్స్ రూ. 3 కోట్లకు తీసుకుంది. భారత పేసర్ రేణుకా సింగ్‌ను గుజరాత్ జెయింట్స్ రూ. 60 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంగ్లండ్ ప్లేయర్ సోఫీ ఎక్లిస్టోన్‌ను రూ. 85 లక్షలకు యూపీ వారియర్స్ ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిటైన్ చేసుకుంది. సౌతాఫ్రికా కెప్టెన్ లారా వొల్వార్ట్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 1.10 కోట్లకు కొనుగోలు చేసింది.

# పని గంటల వివాదంపై కీర్తి సురేశ్ తెలివైన సమాధానం



సినీ పరిశ్రమలో కొన్ని నెలలుగా చర్చనీయాంశమైన '8 గంటల పని' వివాదంపై ప్రముఖ నటి కీర్తి సురేశ్ స్పందించారు. తన కొత్త చిత్రం 'రివాల్వర్ రీటా' ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ నటి దీపిక పదుకొణె ప్రారంభించిన ఈ చర్చపై కీర్తి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.పనివేళల గురించి మాట్లాడుతూ.. "నేను 9 నుంచి 6 గంటలైనా, 9 నుంచి 9 గంటలైనా పనిచేయగలను. అదొక సమస్య కాదు. కానీ ఉదయం 9 గంటలకు సెట్‌లో ఉండాలంటే, నటీనటులు తెల్లవారుజామున 5 గంటలకే లేవాలి. మేకప్ పూర్తి చేసుకుని 7:30 కల్లా లొకేషన్‌కు చేరుకోవాలి" అని వివరించారు. షూటింగ్ పూర్తయ్యాక ఇంటికి చేరేసరికి చాలా ఆలస్యమవుతుందని, దీంతో విశ్రాంతికి సమయం సరిపోదని అన్నారు. "మనిషికి నిద్ర చాలా ముఖ్యం. కానీ మాకు 8 గంటల నిద్ర ఎక్కడుంది?" అని ఆమె ప్రశ్నించారు.అయితే, అవసరమైతే తాను ఎన్ని గంటల పాటైనా నటిస్తానని చెబుతూనే, నటీనటుల కంటే టెక్నీషియన్ల పరిస్థితి మరింత కష్టంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. "మా కంటే వాళ్లు ఎక్కువ సమయం సెట్‌లో ఉంటారు, వారికి కేవలం రెండు, మూడు గంటల నిద్రే దొరుకుతుంది" అని అన్నారు. తెలుగు, తమిళ పరిశ్రమల్లో 8 గంటల పని విధానం ఉందని, కానీ మలయాళం, హిందీ పరిశ్రమల్లో 12 గంటల కాల్షీట్ ఉంటుందని పేర్కొన్నారు.

మొత్తంమీద, కీర్తి సురేశ్ ఒకవైపు దీపిక వాదనలోని నిద్ర ప్రాముఖ్యతను సమర్థిస్తూనే, మరోవైపు నిర్మాతలకు ఇబ్బంది కలగకుండా తాను ఎక్కువ గంటలు పనిచేయడానికి సిద్ధమని చెప్పి తెలివిగా వ్యవహరించారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

# 'ఇఫీ' ఫిల్మ్ ఫెస్టివల్ లో సందడి చేసిన 'కమిటీ కుర్రోళ్లు'




చిన్న సినిమాగా విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఇప్పుడు అంతర్జాతీయ వేదికపై మెరిసింది. గోవాలో జరుగుతున్న 56వ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫీ) 2025లో ఈ సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించింది.ఈ ఏడాది ఆగస్టు 9న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం, తక్కువ బడ్జెట్‌తో రూపొంది అనూహ్య విజయాన్ని అందుకుంది. కొత్త నటీనటులు సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు ప్రధాన పాత్రలలో నటించారు. నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించగా, యదు వంశీ దర్శకత్వం వహించారు. అనుదీప్ దేవ్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించింది.

తెలుగు ప్రేక్షకులను మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు 'ఇఫీ' వంటి ప్రతిష్ఠాత్మక వేదికపై ప్రదర్శితం కావడం పట్ల చిత్ర యూనిట్ ఆనందం వ్యక్తం చేసింది.






# పవన్ కల్యాణ్‌తో లోకేశ్ కనగరాజ్ ?

## .. టాలీవుడ్‌లో హాట్ టాపిక్!

దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్క్ సృష్టించుకున్న దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు తెలుగులో ఓ స్ట్రెయిట్ సినిమా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో ఆయన ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారనే వార్త ఫిల్మ్‌నగర్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. కన్నడలో పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించిన కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నట్లు సమాచారం.'ఖైదీ', 'విక్రమ్' వంటి చిత్రాలతో గ్యాంగ్‌స్టర్ డ్రామాలను కొత్తగా ఆవిష్కరించిన లోకేశ్, ప్రస్తుతం రజనీకాంత్‌తో 'కూలీ' సినిమా చేస్తున్నారు. దీని తర్వాత రజనీకాంత్–కమల్‌హాసన్ కాంబినేషన్‌లో ఓ మల్టీస్టారర్ చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే, తాజా సమాచారం ప్రకారం లోకేశ్ ఆ ప్రాజెక్ట్‌ను పక్కనపెట్టి, పవన్ కల్యాణ్‌తో సినిమా చేసేందుకే ఆసక్తి చూపుతున్నారని అంటున్నారు. ఈ సినిమాలో నటించేందుకు పవన్ కూడా సుముఖంగా ఉన్నారని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం పవన్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా తర్వాత ఆయన మరో ప్రాజెక్ట్‌కు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ఆయన తదుపరి చిత్రం లోకేశ్ దర్శకత్వంలోనే ఉంటుందన్న ఊహాగానాలకు బలం చేకూరుతోంది. అయితే, ఈ వార్తలపై స్పష్టత రావాలంటే నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ' ఛాంపియన్ ' భారీ అంచనాలు




హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరియాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతావరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.

# విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి






విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సినిమాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కనే మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. సెట్స్ లో తమిళ యాక్టర్ వినోద్ సాగర్, ఆర్నాల్డ్ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో హాలీవుడ్ స్టార్ ఈ సినిమాలో నటిస్తున్నారనే విషయం కన్ఫార్మ్ అయింది. ఆయన ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.

# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని



రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613